ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నెల్లూరు : fb.com/vaartha
Published fromNellore Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, , Nalgonda, Tadepalligudem,Srikakulam
6-2-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 6 పేజీలు: 10+4 వెల: 6.50

### లక్నో జైలులో 63 మందికి హెచ్ఐవి

### హెచ్-4 వీసాదారులకు ఊరటనిచ్చే బిల్లు

5లో

## అన్ని సౌకర్యాలతో మేడారం ముస్తాబు

### 6వేల బస్సులతో రవాణా

**మేడారం, ప్రభాతవార్త :** ఈ సారి జరిగే మహాజాతరకు కోటికి పైగా భక్తులు వస్తున్నందున పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాట్లు ఈ సారి చక్కగా కల్పిస్తున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ ఎం.డీ సజ్జనార్‌తో కలిసి శిశు సంక్షేమం,పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్కతో కలిసి మేడారాన్ని సందర్శించారు. మేడారంలోని హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా పనులు ఉంటాయని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం ఒప్పందం ప్రకారం ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సౌకర్యాన్ని మహిళలు వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా గతంలో ఏర్పడిన సమస్యలను అధిగమించాలని నిధులను కూడా సీఎం రేవంత్‌రెడ్డి ముందస్తుగానే మంజూరు చేశారని అన్నారు. రూ.75కోట్లను మొదటి విడతగా, రూ.25కోట్లను రెండవ విడతగా నిధులను విడుదల చేసి పనులు సకాలంలో పూర్తి అయ్యే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా ఆర్టీసీ పరంగా గతంలో బస్సులు సరిపోకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. అలాంటి సమస్యలు ఏర్పడకుండా ఈ సారి 6వేల బస్సు సర్వీసులను ఆర్టీసీ ద్వారా నడుపుతున్నారని తెలిపారు. మొబైల్ టీంల బృందాలు ములుగు నుండి పస్ర వరకు, పస్ర నుండి తాడ్వాయి వరకు, తాడ్వాయి నుండి మేడారం వరకు, మంగపేట నుండి ఏటూరునాగారం మీదుగా తాడ్వాయి వరకు గస్తీ ముమ్మరం చేస్తారని అన్నారు. ఆర్టీసీ బస్సులు ఎక్కడ ఆగిపోయినా వాకీటాకీల ద్వారా సమాచారం తెలుసుకుని పోలీసు అధికారులు గస్తీ బృందాలు పాడైన బస్సును పక్కకు పెట్టి అదనపు బస్సును అందిస్తారని అన్నారు. ఆయన వెంట ఆర్టీసీ ఎం.డీ.సజ్జనార్, ఆర్టీసీ ఆర్.ఎం, ఆర్టీసీ డీఎం, కింది స్థాయి అధికారులు పాల్గొన్నారు.


సోమవారం అసెంబ్లీలో ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

## పరిపాలనలో వికేంద్రీకరణ

- దానికే ప్రభుత్వం కట్టుబడిఉంది..
- విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం
- వ్యవసాయంలో అనూహ్య సంస్కరణలు
- రాష్ట్రవ్యాప్తంగా 10,132 హెల్త్ క్లినిక్‌లు, 1142 పిహెచ్‌సిలు, 53 ఏరియా ఆస్పత్రుల ఏర్పాటు
- అసెంబ్లీ ఉభయసభల ప్రసంగంలో గవర్నర్ నజీర్

**విజయవాడ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి :** పరిపాలన వికేంద్రీకరణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్పష్టం చేసారు. జిల్లాలు, డివిజన్‌లు పునర్విభజన ద్వారా పాలన ప్రజల దగ్గరకు తీసుకుని వెళ్లామన్నారు.ప్రభుత్వం ప్రజల సౌలభ్యం కోసమే మార్పులు సంస్కరణలను చేపట్టిందన్నారు.విద్యకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. వైద్యం.వ్యవసాయంలో అనుహ్య మార్పులు చేసిందన్నారు.ఇంటి ముంగిటకు మౌలిక అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు. అసెంబ్లీ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభ మయ్యాయి,ఈ సమావేశాలకు హాజరైన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి, శాసనసభా స్పీకరు తమ్మినేని సీతారామ్, శాసన మండలి ఛైర్మన్ మోషెన్ రాజులు ఘనస్వాగతం పలికారు.

అనంతరం శాసనసభలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. అబ్దుల్ ప్రసంగం చేస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా సంస్కరణలు. పేద పిల్లలకు గ్లోబల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నాం. మనబడి నాడు-నేడు ద్వారా స్కూల్స్ రూపురేఖలు మార్చాం. విద్యారంగంపై రూ.73,417 కోట్లు ఖర్చు చేశాం.

చదువుకు పేదరికం అడ్డుకాకూడదని అమ్మఒడి పథకం తెచ్చాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలే లక్ష్యంగా నాడు-నేడు కార్యక్రమం.విద్యార్థుల ఖాతాల్లో నేరుగా రూ15 వేలు జమ చేస్తున్నాం. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు జగనన్న గోరుముద్ద అమలు చేస్తున్నాం.ఇప్పటి వరకు గోరుముద్దకు రూ.4,417కోట్లు ఖర్చు చేశాం. జగనన్న గోరుముద్ద కోసం ఏటా రూ.1,910కోట్లు ఖర్చు చేస్తున్నాం. జగనన్న విద్యాకానుక కోసం ఇప్పటి వరకు రూ.3,367 కోట్లు ఖర్చు చేశాం. విద్యా సంస్కరణల్లో డిజిటల్ లెర్నింగ్ కీలకమైనది. 8,9 తరగతుల విద్యార్థులకు 9,52,925 ట్యాబ్స్ పంపిణీ చేశాం.వచ్చే ఏడాది జూన్ నుంచి ఒకటో తరగతి నుంచి ఐటీ విధానం.ప్రతీ ఏటా ఒక తరగతికి ఐబీ విధానం పెంచుకుంటూ వెళ్తాం. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా విద్యాబోధన. విదేశాల్లో చదువుకునే విద్యార్థుల కోసం విదేశీ విద్యాదీవెన పథకం >>6


గవర్నర్ ప్రసంగాన్ని వింటున్న సిఎం జగన్



## హ్యాట్రిక్ ఖాయం

### ఎన్డీయేకు 400, బిజెపికి 370 సీట్లు గ్యారంటీ

### వెయ్యేళ్ల అభివృద్ధి ప్రణాళిక మూడో టెర్మ్‌లో అందిస్తాం

### ఆర్థిక శక్తిలో భారత్‌ను మూడో స్థానానికి తెస్తాం

### లోక్‌సభలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** భారతీయులు వెయ్యేళ్లు గుర్తుంచుకునేవిధంగా మూడో విడత ఎన్డీయే పాలన కొనసాగిస్తామని ప్రధానిమోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేతీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొన్న ప్రధాని లోక్‌సభలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో 400 సీట్లు ఎన్డీయేకు ఖాయం అని అన్నారు. ఒక్క భారతీయ జనతాపార్టీకే 370కిపైగా స్థానాలు లభిస్తాయని, అభివృద్ధి అజెండాగా ముందుకు సాగిపోతామని మోడీ అన్నారు. 2014 మధ్యంతర బడ్జెట్‌నాటికి యుపిఎ ప్రభుత్వ హయాంలో దేశం ప్రపంచంలోనే 11వ ర్యాంకులో ఉందని, ఆర్థికవ్యవస్థపరంగారెండో విడత తాముఅధికారంలోకి వచ్చేసరికి ప్రపంచం >>2

### మరో పదేళ్లు విపక్షంలోనే కాంగ్రెస్

2లో

## 8 దాకా అసెంబ్లీ సమావేశాలు

### బిఎసిలో నిర్ణయం

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం అనంతరం బిఎసి సమావేశం స్పీకరు తమ్మినేని సీతారామ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి విపక్షాలు హాజరుకాలేదు. సిఎం జగన్ సమావేశానికి హాజరయ్యారు.ఈ సమావేశాల్లో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను 7వ తేదిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టే తీర్మానాలు, ఇతరంశాలపై బిఎసిలో చర్చించారు. సమావేశాలను 8వ తేది వరకు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు.సభా వ్యవహారాల మంత్రి బుగ్గన,మంత్రు పెద్దిరామచంద్రరెడ్డి. జోగి రమేష్,శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. బిఎసి సమావేశాల అనంతరం శాసనసభలో సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.



సోమవారం అసెంబ్లీ బయట టిడిపి నేతలు ఆందోళన చేస్తున్న దృశ్యం

## మమ్మల్ని అడ్డుకుంటారా?

### పోలీసులకు ఆ హక్కు ఎక్కడిది?

### ప్రశ్నించిన ఎమ్మెల్యే బాలకృష్ణ

### ప్లకార్డులతో టిడిపి సభ్యుల ఆందోళన

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ వెళ్లే సభ్యులను అడ్డుకునే హక్కు ఎక్కడిదని తెలుగుదేశం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ మండిపడ్డారు. సచివాలయం అగ్నిమాపక కేంద్రం వద్ద బైబై జగన్ అంటూ ప్లకార్డులు పట్టుకొని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు నిరసన తెలిపారు. బారికేడ్లు అడ్డుపెట్టి పోలీసులు వారిని అడ్డుకోవడంతో నేతలు వాగ్వాదానికి దిగారు.జాబ్ క్యాలెండర్ విడుదల ఎప్పుడు?,పోలవరం పూర్తి ఎక్కడా? అని నినాదాలు చేసారు.ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ పనైపోయిన వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గురించి చేప్పేందుకు ఏముంటుందని వ్యాఖ్యా నించారు.తమను చూసి సిఎం >>2

## యువతకు 20 లక్షల ఉద్యోగాలు

### అధికారంలోకి రాగానే అమలు చేస్తాం

### జగన్ ఓ అక్రమార్జునుడు

### చింతలపూడి సభతో గెలుపు క్లారిటీ

### 'రా కదలిరా' బహిరంగసభలో చంద్రబాబు


సోమవారం చింతలపూడి సభలో అభిమానులిచ్చిన ఖడ్గంతో చంద్రబాబు

**చింతలపూడి,(లింగపాలెం), ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రాజకీయ బహిరంగ సభలో తనను తాను అర్జునుడుగా పోల్చుకుంటు జరగబోయే ఎన్నికలు యుద్ధంలో తాను అర్జునుడినని చెప్పుకుంటున్నారని అయితే జగన్ అక్రమార్జునుడు తప్ప అర్జునుడుకాదని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం సాయింత్రం ఏలూరు జిల్లా చింతలపూడిలో జరిగిన రా కదిలి రా బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రజల ఖాతాల్లోకి తాను డబ్బుల వరద కురిసిస్తున్నానని అందువల్ల ప్రజలకు డబ్బులే డబ్బులని జగన్ చేబుతున్నారని కానీ ప్రజలకు ఈ ఐదేళ్లలో అనేక రకాలుగా దెబ్బలే మిగిలాయని యద్దేవా చేసారు. జగన్ మద్యంవల్ల ముప్పై లక్షల మంది అనారోగ్యం పాలయ్యారన్నారు. తొమ్మిదిసార్లు కరెంటు బిల్లులు పెంచారని,నిత్యావసర వస్తువులు దారుణంగా పెరిగాయన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే ఎలిజా గ్రాఫ్ పడిపోయి చీటి చిరిగిపోయిందన్నారు. జనం ఇచ్చే షాక్‌తో దెందులూరి ఎమ్మెల్యే అబ్బాయి చౌదరి తిరిగి అమెరికా పోవాలని చింతమనేనిపై ఆయన పెట్టని కేసులేదన్నారు. కైకులూరి ఎమ్మెల్యే చెరువులు దోపిడిలో నెంబర్ వన్‌గా నిలిచారన్నారు. చింతలపూడి సభ చూసాక తనకు కొండంతబలం వచ్చిందని గెలిచేది తెలుగు దేశం జనసేన అభ్యర్థులే అన్నారు. కోడి కత్తి కేసులోశ్రీను జైలులో వుంటే వివేకాను హత్యచేసినవ్యక్తి రోడ్లమీద తిరుగుతున్నారన్నారు.రాష్ట్రంలో పులివెందుల మాదిరి పంచాయితీ రాకుండా ప్రజలే కళ్ళు తెరవాలని లేకుంటే రాష్ట్రం మరింత నాశనం కాగలదన్నారు.

66 రోజుల్లో జగన్ పాలన ముగియబోతుందని ఆయనను దింపటానికి జనం సిద్ధంగా వున్నారన్నారు. రాష్ట్రాన్ని 12 లక్షల కోట్ల అప్పుల పాలు చేసారని తిరిగి ఇటుక ఇటుక పేర్చుకుంటు అభివృద్ధి చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సభలో చంద్రబాబు సూపర్ సిక్స్ ప్రణాళికను ప్రకటించారు. చితికిపోయిన కుటుంబాన్ని కాపాడుకోవాలని జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రం యొక్క బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీసాడని ఆయన ఓ విధ్వంసకారుడు,అవినీతిపరుడు,సైకో అని చంద్రబాబు ఆరోపించారు.ఆడబిడ్డలకు కల్పించే రాయితీలను వివరించారు. బిసిలకు ప్రత్యేక చట్టం తెస్తామని ఎన్నికలు మ్యానిపెస్టోల్లో బిసిలకోసం పూర్తి ప్రణాళిక అందిస్తామన్నారు. ఆడపిల్లల విద్యకు తెలుగుదేశం ఎన్టి.ఆర్ కాలం నుంచి ఎంతో ప్రాధాన్యత ఇస్తూ వచ్చిందని మగపిల్లల కన్నా ఆడపిల్లలు ఎంతోబాగా చదువుతున్నారని అందుకే వరకట్నం పోయి రివర్స్‌కట్నం వచ్చిందని అది నేను ఇచ్చిన ధైర్యమని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఆస్తిలో సమాన హక్కును తెలుగుదేశం కల్పించిందన్నారు. యువతకు ఏటా 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగం కల్పించే బాధ్యత >>2



## జార్ఖండ్‌లో గెలిచిన చంపై సోరెన్

### జెఎంఎంకు 47 మంది మద్దతు

**రాంచి, ఫిబ్రవరి 5:** జార్ఖండ్ సిఎంగా హేమంత్ సోరెన్ రాజీనామా అనంతరం ముఖ్యమంత్రిగా ఎంపికయిన చంపైసోరెన్ అసెంబ్లీలో తన మెజార్టీని నిరూపించుకున్నారు. మొత్తం 81 మంది సభ్యులున్న అసెంబ్లీలో చంపై సోరెన్‌కు 47 మంది ఓట్లు లభించాయి. మెజార్టీ మార్కు 41 కాగా చంపైసోరెన్‌కు 47 ఓట్లు వచ్చాయి. వ్యతిరేకంగా 29 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీనితో విశ్వాసపరీక్షలో సోరెన్ నెగ్గినట్లు గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ప్రకటించారు. అనంతరం చంపైసోరెన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. విశ్వాసపరీక్ష ముగిసిన తర్వాత అసెంబ్లీ మంగళవారానికి వాయిదాపడింది.81 స్థానాలున్న అసెంబ్లీలో జార్ఖండ్ ముక్తిమోర్చాకు 29 మంది ఎమ్మెల్యే >>2

## పోలవరం నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలి

### రాజ్యసభలో బిజెపి ఎంపి జివిఎల్ డిమాండ్



**విశాఖసిటీ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** పోలవరం నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలని రాజ్యసభలో బిజెపి ఎంపీ జివిఎల్ డిమాండ్ చేశారు. సోమవారం రాజ్యసభలో బిజేపి పార్లమెంటు సభ్యులు జివిఎల్ నరసింహారావు ఆంధ్రప్రదేశ్‌లో గత రాష్ట్రా ప్రభుత్వాలు అనేక దశాబ్దాలుగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి తగిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. పోలవరం జాతీయ ప్రాజెక్టుకు ప్రధాన మంత్రి పోలవరం సాగునీటి ప్రాజెక్టు అని పేరు పెట్టాలని కేంద్రాన్ని ఆయన కోరారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యవైఖరిని పార్లమెంటులో తీవ్రంగా ఆయన దుయ్యబట్టారు.

పోలవరం నీటిపారుదల ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టు గుర్తించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం పోలవరానికి విడుదల చేసిన నిధులను పార్లమెంట్ ద్వారా తెలుగు ప్రజలకు తెలియజేసి ప్రయత్నం చేశారు. కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ జీవీఎల్ ప్రశ్నకు సమాధానం ఇస్తూ పోలవరం నీటిపారుదల ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రూ15.146 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు అమలులో >>2



## అభివృద్ధి వినలేక టిడిపి సభ్యులు పరార్

### -మంత్రి వేణుగోపాల కృష్ణ

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంలో విద్య, వైద్యం అంశాలపై గురించి ప్రస్తావించగానే టిడిపి ఎమ్మెల్యేలు పారిపోయారని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ(వేణు) అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ గతంలో రాజకీయ నాయకుల మీద నమ్మకం ఉండేదన్నారు.

ఎపిలో వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగంపై >>2

## పోటీ పరీక్షల్లో అవకతవకలపై కొరడా

### కోటి జరిమానా: లోక్‌సభలో బిల్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** పోటీ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడేవారిపై కేంద్రం కొరడా ఝుళిపించనుంది. అక్రమార్కులను అడ్డుకునేందుకు వీలుగా పబ్లిక్ ఎగ్జామినేషన్స్ బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. దీని కింద నేరం నిరూపణ అయితే గరిష్టంగా పదేళ్ల జైలుశిక్ష, రూ.కోటి వరకు జరిమానా విధించనుంది. కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లు వ్యవస్థీకృత ముఠాలు, మాఫియాపై ఉక్కుపాదం మోపనుంది. వారితో చేతులు కలిపిన ప్రభుత్వ అధికారులను కూడా శిక్షించనున్నారు. రాజాస్థాన్, హర్యానా, గుజరాత్, బీహార్ వంటి రాష్ట్రాల్లో ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా పలు పోటీ పరీక్షలు వాయిదా పడిన నేపథ్యంలో కేంద్రం ఈ చట్టాన్ని తీసుకు వచ్చింది. కంప్యూటరైజ్డ్‌పరీక్షల ప్రక్రియను మరింత సురక్షితంగా మార్చే దిశగా సిఫార్సుల నిమిత్తం ఉన్నతస్థాయి జాతీయ సాంకేతికకమిటీని ఇందులో ప్రతిపాదించారు. పబ్లిక్ ఎగ్జామినేషన్ సిస్టమ్‌లో పారదర్శకత, విశ్వసనీయతను తీసుకువచ్చే లక్ష్యంతో కేంద్రం ఈ బిల్లును తీసుకువచ్చింది. అలాగే నిజాయతీతో చేసే ప్రయత్నాలకు తగిన ప్రతిఫలం లభిస్తుందని, తమ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని యువతకు భరోసా ఇవ్వడమే దీని ఉద్దేశం. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముచేసిన ప్రసంగంలో ఈబిల్లు గురించి ప్రస్తావించారు. అవకతవకల విషయంలో యువత ఆందోళన ప్రభుత్వానికి తెలుసని, ఈ సమస్యపై కఠినంగా వ్యవహరించేందుకు ఒక కొత్త చట్టాన్ని రూపొందించాలని నిర్ణయించిందని వెల్లడించారు.



# పశువుల మేతకు వెళ్లి శవమై తేలిన తల్లి, కూతురు

## ముచ్చివోలు గ్రామంలో విషాదం

**శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో సోమవారం సాయంత్రం విషాదం చోటు చేసుకుంది. పశువులను మేతకోసం వెళ్ళిన తల్లి,కూతుళ్ళు శవమై తేలారు. వివరాలిలా వున్నాయి. శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో రామ లక్ష్మమ్మ (52), మునిరత్నమ్మ (26) పశువులను మేపకం జీవనాధారంగావుండేది. ఎప్పటిలాగే యథావిధిగా సోమవారం ఉదయం పశువులను మేపుటకు అడవికెళ్ళారు. మధ్యాహ్నం భోజనం అనంతరం చేతులు కడుక్కోవడానికి చెరువులో దిగగా, ప్రమాదవశాత్తు చెరువులో పడి తల్లి, కూతుళ్ళు ఇద్దరూచనిపోయారు. ఇటీవల చెరువుల్లోని మట్టిని తరలించి పతులుపతులుగా గుంతలు ఏర్పడ్డాయి. రెండు నెలలక్రితం భారీ వర్షాలకు చెరువులు నిండుకుండలను తలపిస్తూ ఎక్కడ గుంతలు వున్నాయో తెలియని పరిస్థితి. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం 4 గంటల సమయంలో గ్రామస్తులు చెరువుకట్ట మీద వారు భోజనం చేసిన క్యారీబాక్సులు గమనించడంతో ప్రమాదవశాత్తు తల్లికూతుళ్ళు చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు చోటు చేసుకున్నాయి. మృతురాలు మునిరత్నమ్మ అదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌తో 13 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు, కుమార్తె వున్నారు. మరో మృతురాలు రామలక్ష్మమ్మ ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. దీనిపై పోలీసులకు వివరణ కోరగా తమకు ఎలాంటి సమాచారం అందలేదని తెలిపారు.



# నేటి నుంచి భువనేశ్వరి 'నిజం గెలవాలి' పర్యటన

**అమరావతి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి తలపెట్టిన 'నిజం గెలవాలి' కార్యక్రమం వివరాలను పార్టీ అధిష్ఠానం వెల్లడించించి. మంగళవారం నుంచి భువనేశ్వరి గుంటూరు, నరసరావుపేట, విజయవాడ, పార్లమెంట్ నియోజవర్గాల్లో పర్యటిస్తారని పార్టీపేర్కొంది.. 6న మంగళగిరి నియోజకవర్గంలో పర్యటించిన తర్వాత అనంతరం 7వ తేదీన తెనాలి, ప్రత్తిపాడు, చిలకలూరిపే నియోజవర్గాల్లో పర్యటించనున్నారు. 8న తాడికొండ నియోజకవర్గంలో పర్యటింస్తారు. 9న నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో భువనేశ్వరి 'నిజం గెలవాలి' కార్యక్రమాల్లో పాల్గొంటారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో మస్థాపంతో మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి కలుసుకోనున్నారు.. కార్యకర్తలకుటుంబాలను ఓదార్చి, ఆయా కుటుంబానికి ఆర్థికసాయం అందజేయనున్నారు.

# మంత్రి పెద్దిరెడ్డి కాంగ్రెస్‌ను విమర్శించడమా : కామన ప్రభాకరరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తల్లి పాలు తాగి రొమ్మును గుద్దినట్లు మాట్లాడుతున్నాడని కోనసీమ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకరరావు వైసిపి మంత్రులపై ధ్వజమెత్తారు. నిన్న కాంగ్రెస్ పార్టీను ఒక శవంతో పోల్చిన మంత్రి పెద్దిరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ పెద్దిరెడ్డి మీ రాజకీయ జీవితం ఎక్కడి నుండి ప్రారంభమైంది తెలుసుకుని మాట్లాడటం మంచిదని, నీకు రాజకీయ భిక్ష పెట్టిన తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం నీ దిగజారుడు తనానికి నిదర్శనమని కామన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నీవు శవంగా పోల్చడం నీవు మీ ప్రభుత్వం వైఎస్ షర్మిల బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి మీ నాయకుడు మీరు అభద్రతకు లోనై ఏం మాట్లాడాలో తెలియకుండా పిచ్చపిచ్చగా మాట్లాడుతూ అధికారం కోల్పోతున్నాం అన్న భయంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మీరు చేస్తున్న విమర్శలు ప్రజలు గమనిస్తున్నారని తొందరలోనే నీకు ప్రజలు గుణపాటం చెబుతారని, ఇప్పటికైనా మంచిగా మీరు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని కాంగ్రెస్ పార్టీకి క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంటెద్దు బాబి, మహమ్మద్ ఇస్మాయిల్ ఆరిఫ్, కుడిపూడి శ్రీను, వడ్డీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కార్మిక నాయకుడు గౌస్ మృతి

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డివిజనజల్ సహాయ కార్యదర్శి కెఎండి గౌస్ (54) సోమవారం మృతి చెందారు. స్థానిక రైల్వే డీజిల్ షెడ్డులో సీనియర్‌సెక్షన్ ఇంజినీర్‌గా పని చేస్తున్న ఆయన ఈ నెల ఒకటిన జరిగిన సూపర్‌వైజర్స్ సమావేశంలో చాతినొప్పితో స్పృహ తప్పి పడిపోయారు. సహచరులు వెంటనే రైల్వే ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సలో ఆయనకు గుండెపోటు వచ్చినట్లు నిర్ధారించి మెరుగైన చికిత్స నిమిత ం కర్నూలులోని కార్పొరేట్ ఆసుపత్రికి రెఫర్‌చేశారు. సోమవారం మధ్యాహ్నం ఆయనకు బైపాస్ సర్జరీ చేసే సమయంలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఏడిఎస్ గౌస్ మృతి చెందారనే విషయం తెలియగానే గుత్తి, గుంతకల్లు డీజిల్ షెడ్, మజ్దూర్ యూనియన్‌లో విషాదచాయలు అలుముకున్నాయి. మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డివిజనల్ సహాయ కార్యదర్శి గౌస్ మృతి చెందడం పట్ల స్థానిక ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, మాజీ ఎ మ్మెల్యేజితేంద్రగౌడ్, అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, సీనియర్ డిఎంఇలు మంగాచార్యులు, రమేష్, సీనియర్ డిఇఇ సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, డిటిటిసి



గుంతకల్లు డివిజనల్ సహాయ కార్యదర్శి కెఎండి గౌస్

ప్రిన్సిపాల్ ఆర్.నాగేశ్వరరావు, ఏఎంఇ నవీన్‌కుమార్, రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ అధ్యక్ష కార్యదర్శిలు సుదర్శన్‌రాజు, విజయకుమార్, కోశాధికారి శ్రీనివాస్ శర్మ, డివిజనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు, పెన్షనర్ సంక్షేమ సంఘండివిజనల్‌కార్యదర్శి మస్తాన్‌వలి, సిసిఎస్ డైరెక్టర్లు రమేష్, సుధాకర్, డివిజన్ పరిధిలోని అన్ని బ్రాంచిలకు చెందిన కార్యవర్గ సభ్యులు, ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి ప్రభాకర్, పలువురు ప్రముఖులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# తెలుగు భాష అజరామరం

## : ఎఎన్యూ విసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్

## వర్సిటీలో అట్టహాసంగా తెలుగు భాష సేవారత్న పురస్కారాల ప్రదానోత్సవం

## ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :** దేశ భాషలందు తెలుగు లెస్స అనే నానుడి వాస్తవమేనని తెలుగు భాష అజరామరంగా వెలుగొందుతుందేని ఏఎన్యూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం,ఆంధ్రప్రదేశ్ ప్రవాసాంధ్ర తెలుగు సంఘం సంయుక్తంగా పత్రికా రంగంలో విశేషకృషి చేసినవారికి తెలుగు భాషా సేవారత్న పురస్కారాల ప్రధానోత్సవ వేడుకను నిర్వహించాయి.ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ సమాజ అభ్యున్నతికి పత్రికలు దోహదపడ్డాయని జర్నలిజంలో విశేష కృషిచేసి తెలుగు బాషకు పట్టం కట్టిన జర ్నలిస్టుల సేవలు మరువలేని వన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎస్వీ యూనివర్సిటీ మాజీ



సోమవారం నాగార్జునవర్సిటీలో అవార్డుల ప్రదానోత్సవ దృశ్యం

ఉపకులపతి ప్రొపెసర్ కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ సాహిత్యం రంగంలో తెలుగుకు ఎంతో విశిష్టత ఉందని,తెలుగు రచనలు నిరంతరం రావాలని అందుకు జర్నలిస్టలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ వేడుకలకు ఏఎన్యూ రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాదమూర్తి అధ్యక్షత వహించగా,ఏపి సిఆర్ మీడియా అకాడమీ మాజీ అధ్యక్షుడు కొమ్మినేని శ్రీనివాసరావు,దర్శన నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ,సీనియర్ సినీ గేయరచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజలు ప్రసంగించారు.ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ స ్వరూపరాణి,జర్నలిజం మాస్ కమ్యూనికేషన్ విభాగాధిపతి డాక్టర్ జి.అనిత,ఫార ్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొపెసర్ ఏ.ప్రమీల రాణి,అధికార భాష సంఘం సభ్యులు డాక్టర్ రాయచంద్రారెడ్డి,డాక్టర్ వెంకటయ్య,డాక్టర్ మస్తానమ్మ,తదితరులు పాల్గొన్నారు. తమ్మారెడ్డి భరద్వాజ,డాక్టర్ సుద్దాల అశోక్ తేజ,చల్లా అనంత పద్మనాభ స్వామి,కుప్పిలి పద్మ,కొమి ్మనేని శ్రీనివాసరావు,వివిఆర్ కృష్ణంరాజు,మదన్మోహన్,డాక్టర్ రెంటాల జయదేవ్ ,యాబలూరి సీతారామశర్మ,గుళ్ళపల్లి దినా ్బాబు,రేవూరు ఉమామహేశ్వరరావు, రఘురాములు తుమ్మలపల్లి,గడ్డం కృష్ణమూర్తి,గండూరి రాజశుక్ల,తుర్లపాటి నాగభూషణరావు,నందం




# భావితరాలకు సంస్కారం, సంస్కృతిని అందించాలి

## - పద్మశ్రీ గరికపాటి నరసింహారావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త):** పిల్లలకు తల్లిదండ్రులు ఆస్తిపాస్తులు అందించడంపై దృష్టి పెట్టడం కన్నా సంస్కారం, భారతీయ సంస్కృతిని అందించడంపై దృష్టి పెట్టాలని సహస్రావధాని, పద్మశ్రీ గరికపాటి నరసింహారావు హితవు పలికారు. అయోధ్య బాల రామ మందిరం నిర్మాణంలో అతి ముఖ్యమైన యంత్ర నిర్మాణ కర్తృత్వం వహించిన బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబర శాస్త్రిని రావులపాలెం ముసలి రామాలయం వద్ద ప్రగతి భారతం ట్రస్ట్ ఆధ్వర్యంలో గరికపాటి నరసింహారావు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిదంబర శాస్త్రి మాట్లాడుతూ రాముడంటే పరబ్రహ్మ స్వరూపమన్నారు. రాక్షసుల చేతుల్లో చిక్కుకొని సూర్యుడు, మోఘాధిపతి అయిన ఇంద్రులకు మాత్రమే దక్కి అహల్యగా పడి ఉన్న ఈ నేలపై అసుర సంహారం చేసి భూమిని వ్యవసాయానికి అనుకూలంగా మలిచి ప్రజలంతా మూడు పూటలా అన్నం తినేలా చేసిన మహానుభావుడు శ్రీరామచంద్రుడని అన్నారు. అందుకనే మన పెద్దలు అన్నమో రామచంద్ర అని ఆయననే కీర్తిస్తారని రామాయణంలో దాగి ఉన్న అతి ముఖ్యమైన ధర్మ సూక్ష్మాన్ని వివరించారు. 500 ఏళ్లుగా లక్షలాది ప్రజల త్యాగ ఫలితంగా ఏర్పడిన రామ మందిరంలో చేసిన యంత్ర నిర్మాణ కర్తృత్వం తనకు దక్కడం హనుమత్ కృపగా, బాల రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కనులారా వీక్షించడం మన అదృష్టంగా చిదంబర శాస్త్రి అభివర్ణించారు. గరికపాటి నరసింహారావు మాట్లాడుతూ పిల్లలను ఐదు సంవత్సరాల వయసు వచ్చే వరకు కౌసల్యా దశరథులు బాల రామున్ని పెంచినట్లు పెంచాలని, ఐదు సంవత్సరాల తర్వాత 15 ఏళ్ల పాటు దాసునిలా పెంచాలని, తర్వాత వారికి స్వేచ్ఛని ఇవ్వాలని వ్యాఖ్యానించారు. పిల్లలను చిన్నప్పుడు తల్లిదండ్రులు హాస్టల్లో పడేస్తే ఆ పిల్లలే పెరిగి పెద్దయ్యాక తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో పడేస్తున్నారని ప్రస్తుత సమాజ ధోరణిని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి భారతం ట్రస్ట్ సభ్యులు, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, భారతీయ జనతా పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పరిపాలనలో వికేంద్రీకరణ

>> అమలు.అత్యున్నత 50 విద్యా సంస్థల్లో గుర్తించిన 20 ఫ్యాకల్టీలలో ఏ విభాగంలోనైనా విదేశీ విద్యను అభ్యసించవచ్చు. ఇప్పటి వరకు రూ.1.25 కోట్ల వరకు మొత్తం రీయింబర్స్ చేస్తున్నాం.ప్రభుత్వ కృషితో స్కూల్స్‌లో డ్రాపౌట్లు గణనీయంగా తగ్గాయి. రాష్ట్రవ్యాప్తంగా 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు. 1142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 177 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు. 53 ఏరియా ఆసుపత్రులు తొమ్మిది జిల్లా ఆసుపత్రుల్లో వసతులు అభివృద్ధి.నాడు-నేడు ద్వారా ఆసుపత్రుల్లో సౌకర్యాలు మెరుగు.ఇప్పటి వరకు 53,126 మంది వైద్య సిబ్బందిని నియమించాం.ఫ్యామిలీ డాక్టర్ కింద 3.03 కోట్ల ఓపీ సేవలు అందించాం. ఇప్పటి వరకు 1.3 కోట్ల గ్రామీణ రోగులకు ఇంటి వద్దే వైద్య సేవలు.ఆరోగ్యశ్రీ సేవలను మరింత విస్తృతం చేశాం. ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 12 మంది పారామెడికల్ సిబ్బందిని నియమించాం. ఇప్పటి వరకు 1.32 కోట్ల ప్రత్యేక రోగుల సేవలు అందించాం. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం దిశగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం.వ్యవసాయ రంగంలోరైతులు రాష్ట్రానికి వెన్నుముక.62 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు.10,778 రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు. ఇప్పటి వరకు 53.53లక్షల కోట్లు రైతులకు రైతు భరోసా ఇచ్చాం.రైతు భరోసా కింద రూ.33,300 కోట్లు పంపిణీ.రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నాం. ఉచిత పంట బీమా కింద 54.75 లక్షల మంది రైతులకు రూ.7802 కోట్ల క్లైయిమ్‌లు. మిచాంగ్ తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు రూ.347.55 కోట్లు విడుదల.జీఎస్‌డీపీలో వ్యవసాయం వాటా ఏపీలో 36 శాతం కాగా, జాతీయ సగటు 18 శాతమే.ఆక్వా రంగంలో రూ.50.30 కోట్లతో 35 ఆక్వాల్యాబ్‌లు ఏర్పాటు. ఆక్వా రైతులకు రూ.1.50 కే యూనిట్ విద్యుత్ సరఫరా.ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రతీ కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. దేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో 30 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానం. వేటకు వెళ్లి మత్స్యకారులు చనిపోతే రూ.10 లక్షల పరిహారం 20 వేల ఫిషింగ్ బోట్లకు డీజిల్ సబ్సిడీ కింద రూ.128 కోట్లు. 61 వేల మంది ఆక్వా రైతులకు విద్యుత్ ఛార్జీ రాయితీ రూ.3186కోట్లు. 2.12 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఆక్వా కల్చర్. రొయ్యల ఉత్పత్తిలో 75 శాతం వాటాతో ఆక్వా వాబ్ ఆఫ్ ఇండయి ఏపీమహిళా సాధికారతలో మహిళా సాధికారత, శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ. వైఎస్సార్ ఆసరా ద్వారా మహిళా గ్రూపులకు ఆర్థిక సాయం. 78.84 లక్షల మంది మహిళలకు రూ.25,571 కోట్లు. రాష్ట్రంలో 55,607 మెయిన్, మినీ అంగన్‌వాడీ కేంద్రాలు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా 6.4 లక్షల మంది గర్భిణీలు, 28.62 లక్షల మంది పిల్లలకు లబ్ధి. పౌష్టికాహార పథకాలకు రూ.6688 కోట్లు ఖర్చు అంగన్‌వాడీ కేంద్రాలకు రూ21.82 కోట్లు విలువైన గ్రోత్ మానిటరింగ్ పరికరాలు.వైఎస్సార్ పెన్షన్ కానుక కింద 66.34 లక్ష మందికి పెన్షన్ అందిస్తున్నాం.రాష్ట్రంలో దిశయాప్ ద్వారా 3040 కేసులు.పెన్షన్ కానుక. 2024 జనవరి ఒకటో తేదీ నుంచి మూడు వేల పెన్షన్ అందిస్తున్నాం.నెలవారీ పెన్షన్ బడ్జెట్ రూ.1961 కోట్లు పెరిగింది. వైఎస్సార్ సున్నావడ్డీ పథకం కోసం రూ.4,969.05 కోట్లు కేటాయింపు.వైఎస్సార్ చేయూత ద్వారా రూ.14,129 కోట్ల పంపిణీ.వైఎస్సార్ కాపునేస్తం కింద రూ.2,029 కోట్లు జమ. వైఎస్సార్ ఇబిసి నేస్తం కింద రూ.1,257.04 కోట్లు జమ. ఐదేళ్లలో రూ.75 వేలు ఆర్థిక సాయం అందజేస్తున్నాం. 3,57,844 మంది అర్హుల ఖాతాల్లో రూ.2,029 కోట్లు జమ. రూ.71 కోట్ల వ్యయంతో 500 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల కొనుగోలు.దీని ద్వారా 3,27,289 మంది తల్లులకు లబ్ధి. ఆటో ట్యాక్సీ, మ్యాక్సీ, క్యాబ్ మొబైల్ డిస్పెన్సింగ్ ఓనర్లకు 10 వేలు ఆర్థిక సాయం. జగనన్న చేదోడు ద్వారా దుకాణాలు, నాయిబ్రహ్మణులు, దర్జీలకు ప్రభుత్వం 10 వేలు అందిస్తోంది. జగనన్న తోడు ద్వారా వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులకు రూ.10 వేలు వడ్డీలేని రుణం అందిస్తున్నాం. వైఎస్సార్ కళ్యాణమస్తు షాదీ తోఫా ద్వారా రూ.350.89కోట్లు అందిస్తున్నాం. నాన్ డిబిటి కింద 4.23 లక్షల కోట్ల సంక్షేమ ఫలాలు అందించాం. నవరత్నాల ద్వారా పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి.పోలవరం పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.పోలవరం ప్రాజెక్టను పూర్తి చేయడానికి అధిక ప్రాధాన్యత. పిడిఎఫ్ కుటుంబాలకు సానుభూతితో పునరావాసం కల్పించాం.పోలవరం ప్రాజెక్టులో ఇప్పటి వరకు 74.01 శాతం పనులు పూర్తి.ఎల్ఏ అండ్ ఆర్ పనిలో 22.42 శాతం పూర్తి. రూ.280 కోట్లతో 10 టీఎంసీల చిత్రావతి ప్రాజెక్టను పూర్తి చేశాం.అవుకు ప్రాజెక్ట రెండో టన్నెల్‌ను పూర్తి చేశాం. కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేశాం. పులిచింతల నిర్వాసితులకు రూ.142 కోట్లు చెల్లించాం.24 గంటల త్రీఫేజ్ కరెంట్‌ను అందిస్తున్నాం అన్నారు. విద్యుత్ నష్టాలను తగ్గించేందుకు వ్యవసాయ ఫీడర్లు, గ్రామీణ ప్రాంతాలకు 24 గంటల త్రీఫేజ్ కరెంట్ ఇస్తున్నామన్నారు. ఇంధన రంగంలో సబ్సిడీలు, రాయితీలను ప్రభుత్వం కల్పిస్తోంది. రాష్ట్రంలో 19.41 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు పగటి పూట కరెంట్. తొమ్మిది గంటల ఉచిత్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. 1221 కి.మీల రోడ్ల మరమ్మతులకు రూ.490 కోట్లతో పనులు. ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన 880 బస్సులు.జగనన్న టౌన్‌షిప్‌ల కోసం ప్రతీ నియోజకవర్గంలో రెండు ఎంఐజీలేఅవుట్లు. 12,042 ప్లాట్లతో 30 ప్రాజెక్టులు చేపట్టాం.ఐటీ, విమానయన, పర్యాటక రంగంలో భోగాపురంలో మే మూడో తేదీన నిర్మాణ పనులు ప్రారంభించాం.మరో 30 నెలల్లో ఎయిర్‌పోర్టు ప్రారంభించేందుకు సిద్ధం. ఐటీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఐటీ పాలసీ 2021-24 ప్రవేశపెట్టాం.ఐటీ ఫలాలు చివరి మైలురాయి వరకు చేరేలా కృషి. 200 ఎండబ్ల్యూ డేటా సెంటర్ కోసం రూ.14,694కోట్ల పెట్టుబడి. మధురవాడలో ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ ఏర్పాటు. పర్యాటక రంగం అభివృద్ధికి ఏపీ టూరిజం పాలసీ 2020-2025 అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడంపై ఫోకస్ పెట్టామన్నారు.7,290 మందికి ఉపాధి కల్పించేలా రూ.3,685 కోట్ల పెట్టుబడి.వికేంద్రీకరణ విషయంలో వికేంద్రీకరణకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. 13 కొత్త జిల్లాలు ఏర్పాటు కావడంతో పరిపాలన ప్రజలకు మరింత చేరువైంది.2.6 లక్షల మంది వలంటీర్ల ద్వారా ప్రజలకు నేరుగా ప్రభుత్వ సేవలు. జగనన్న సురక్ష ద్వారా కోటి ధృవీకరణ పత్రాలను ఇంటి వద్దకే అందించాం. 35,44,866 ఎకరాల భూమి పేదలకు పంపిణీ, హక్కులు కల్పించాం. 20,24,709 మంది భూమి లేని నిరు పేదలకు ప్రయోజనం. మా ప్రభుత్వంలో పేదరికం 11.52 శాతం నుంచి 4.1 శాతానికి తగ్గింది.రాష్ట్రంలో వివిధ వర్గాల సంక్షేమానికి అమలు చేస్తున్న వైఎస్ఆర్ రైతు భరోసా,జగనన్న గోరు ముద్ద, విద్యాకానుక, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, డాక్టర్ వైఎస్సాఆర్ ఆరోగ్యశ్రీ, పెన్షన్ కానుక, కంటి వెలుగు, నాడు, నేడు, వైఎస్సాఆర్ చేయూత,ఆసరా,మత్స్యకార భరోసా, వైఎస్సాఆర్ బీమా.జగనన్నతోడు తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరును వివరించారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు.ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రా ష్ట్రం నిలుస్తోందన్నారు.జగనన్న అమ్మఒడి పథకం ద్వారా సుమారు 46లక్షమందికిపైగా తల్లులకు ప్రయోజనం కలిగించామన్నారు,తద్వారా వారి బిడ్డలు మధ్యలో చదువు నిలిపివేయకుండా ఆయా బిడ్డల అమ్మలు చర్యలు తీసుకుంటారని భావిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో నూరుశాతం సాక్షరతను సాధించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు.ఈ పథకం ద్వారా 1వ తరగతి నుంచి ఇంటరు చదువుకునే విద్యార్థులున్న తల్లులకు ఏడాది రూ.15వేల చొప్పున రూ.19,617కోట్లు నేరుగా అమ్మఒడి ఖాతాల్లో వేసామన్నారు. మనబడి,నాడు,నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు,471 జూనియర్ కళాశాలలు,151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లువివరించారు.సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి,55607 అంగన్‌వాడీల అభివృద్ధికి మూడు విడుతల్లో రూ.17,805 కోట్లు కేటాయించామన్నారు.కొత్తగా 17వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇప్పటికి అయిదు వైద్యకళాశాలల్లో తరగతులు జరుగుతున్నాయన్నారు.వచ్చే విద్యాసంవత్సరం మరో అయిదు కళాశాలల్లో తరగతులు ఆరంభమవుతాయన్నారు.సంక్షేమం అందరికి అందాలన్న ఉద్దేశంతో గడప,గడపకు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు రూ.3700లు ఖరీదు చేసే విద్యాకిట్లను ఇస్తున్నామన్నారు.

# గవర్నర్ ప్రసంగం అసత్యాల మయం

## ధ్వజమెత్తిన టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

**అమరావతి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల ముందు గవర్నర్ ద్వారా ప్రజల్ని మోసగించటానికి జగన్‌రెడ్డి మరోసారి ప్రయత్నించారని టిడిపి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేవారు.. ధన్యవాదాలు తెలిపే అంశంపై ప్రజలకు వాస్తవాలు చెప్పి, గవర్నర్ ప్రసంగంలోని తప్పుల్ని ఎత్తిచూపుతామని నేతల పేర్కొన్నారు. లేనిదాన్ని ఉన్నట్టుగా భూతద్ధంలో చూపే ప్రయత్నం: ఎమ్మెల్యే, గోరంట్ల బుచ్చయ్య చౌదరి గవర్నర్ ప్రసంగం మొత్తం ఒక వివాదాస్పదమైన, నిస్తేజమైన పాలకు విధానాలకు మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నంగా చేసింది. పాలనలో అరిన విధాలా విఫలమైన ప్రభుత్వం , అంకెలగారడీ చేసి,గవరననర్ ప్రసంగం ద్వారా లేనిదాన్ని ఉన్నట్టుగా భూతద్ధంలో చూపేప్రయత్నం చేసింది.. 36 పేజీల గవర్నర్ ప్రసంగంలో వాస్తవ పరిస్థితులు ప్రజల ముందు ఉంచటంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. అన్నిరంగాల్లో ఫెయిల్యూర్స్ అని అన్నారు. రాష్ట్రాన్ని అప్పులమయం చేసి, అప్పుల్లో దేశంలోనే నంబర్1గా నిలిపారన్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు ముందు ముఖ్యమైన గవర్నర్ ప్రసంగంలో పోలవరం, రాజధాని అంశాల్లో జరిగినమోసం, రైతులు, నిరుద్యోగులు యువతకు చేసిన దాగా, దళితుల, బడుగు, బలహీనవర్గాలకు అందించే రాయితీల్లో చేసిన దగా లాంటి కీలకాంశాలు లేవు. 98 శాతం హామీలు నెరవేర్చాను, 175 స్థానాల్లో గెలిపించండి అనే అర్హత ఈ సిఎంకు లేదు. గవర్నర్ ప్రసంగంలో గత ప్రభుత్వాల పథకాలు పేర్లు మార్చి, అంకలు అటూ ఇటూ మార్చి చెప్పారు. వాస్తవ పరిస్థితులకు, గవర్నర్ ప్రసంగానికి, లోయకు, ఎవరెస్ట్ శిఖరానికి ఉన్నంత తేడా: ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు గవర్నర్ ప్రసంగం అంతా తప్పుల తడకే, పాదయాత్రలో ఎలాగైతే జగన్‌రెడ్డి అబద్ధాలు, అసత్యాలు చెప్పి అధికారంలోకి వచ్చారో, అదే విధంగా నేడు సిఎంగా ఉండి గవర్నర్‌తో కూడా అలాగే అబద్ధాలు చెప్పించారు. అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరానికి, దాని దిగువన ఉండే లోయకు మధ్య ఎంతదూరం ఉంటుందో, అదేవిధంఆ వాస్తవాలకు, గవర్నర్ ప్రసంగానికి మధ్యతేడా ఉంది. నిస్సిగ్గుగా అసెంబ్లీసాక్షిగా గవర్నర్‌తో ఈ ప్రభుత్వం అసత్యాలు



అసెంబ్లీ సమావేశాల నుంచి బాయ్‌కాట్ అనంతరం మీడియాతో మాట్లాడుతున్న టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

పలికించింది. ఎపి అసెంబ్లీకి సంబంధించి జరుగుతున్న ఆఖరి సమావేశాల్లో జగన్‌రెడ్డి తన మోసపూరిత చర్యలను, చేతగానితనాన్ని గవర్నర్ ప్రసంగం ద్వారా కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు.. గవర్నర్‌తో సిఎం సత్యదూరమైన అంశాలు చెప్పించారు. మత్స్యకారుల్ని తానేదే ఉద్ధరించినట్టు గవర్నర్‌తో చెప్పించారు. మత్స్యకార భరోసా గతంలో కంటేఎక్కువగా ఇపుడు రూ.10వేలు ఇస్తున్నట్టు జగన్‌రెడ్డి చెప్పించారు.. గతంతో టిడిపి ప్రభుత్వం ఒక మత్స్యకార కుటుంబంలో ఎంతమందిఉంటే అందరికీ భరోసా కింద రూ.4వేలు (ఒక్కొక్కరికి) అందించింది.

# 175 స్థానాల్లో వైఎస్సార్సీదే విజయం

## మైలవరం ఇన్‌ఛార్జి నర్నాల తిరుపతిరావు యాదవ్

**విజయవాడ,జనవరి 30,ప్రభాతవార్త ప్రతినిధి** మైలవరం పంచాయితీకి ముగింపు పలికారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,సిఎం జగన్.అసెంబ్లీ నియోజక వర్గ ఇంఛార్జిగాజడ్పీటీసీ సభ్యుడు నర్నాల తిరుపతిరావు యాదవ్‌ను నియమించారు. మంత్రి జోగి రమేష్,సిట్టింగ్ ఎంఎల్ఏ వసంత కృష్ణప్రసాద్ మధ్య ఆధిపత్య పోరుతో ప్రత్యామ్నాయాన్ని వెతికారు. ఇక సిట్టింగ్ ఎంఎల్ఏ వస ంత కృష్ణప్రసాద్ వైసీపికి గుడ్‌బై చెప్పబోతున్నట్లు సంకేతాలిచ్చారు. టీడీపి,జనసేన నేతలు తనను ఆహ్వానిస్తున్నట్లు చెప్పుకొచ్చిన విషయం విదితమే. మైలవరం వైసిపి ఇంఛార్జిగా నియమితులైన నర్నాల తిరుపతిరావు యాదవ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. నాకు అవకాశం ఇచ్చిన సిఎం జగన్ మంత్రి జోగి రమేష్‌లకు ధన్యవాదాలన్నారు.మేం వైఎస్‌ను చూసే వచ్చి వైసీపీకి తిరిగాం. మాజీ మంత్రి దేవినేని ఉమా ఎన్ని ఇబ్బందులు పెట్టినా మేం వైసిపికి పనిచేశామన్నారు. ఇక రానున్న ఎన్నికల్లో 175 అసెంబ్లీ నియోజక వర్గాల్లో వైసిపీ గెలుస్తుందనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఇక మైలవరం వైసిపీ పరిశీలకుడు పటమట సురేష్‌బాబు మాట్లాడుతూ వసంత కృష్ణప్రసాద్‌కు చాలా గౌరవం ఇచ్చామని వసంతకు ఉన్న సమస్యలు పరిష్కరించడానికి చాలా కృషి చేశామన్నారు. కానీ పార్టీ వదిలి వెళ్ళాలనే వసంత అలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తనకు రావాల్సినవి అన్ని వచ్చాక ఇప్పుడు అభాండాలు వేయకూడదని, నియోజక వర్గంలో ఏదైనా జరిగితే ఎంఎల్ఏకు తెలియకుండా జరగదన్నారు. మంత్రి జోగి రమేష్‌కు ఆయనకు ఉన్న విభేధాలు అడ్డుకట్ట వేసింది పార్టీయేనన్నారు. ఏ ఎంఎల్ఏకు లేనంత గౌరవం పార్టీ వసంతకు ఇచ్చిందని, వసంత మాటలు మాకు చాలా భాధ కలిగించాయన్నారు. వసంత మాత్రమే కాదు..ఏపీ మొత్తం అప్పులపాలై ఉంది. చంద్రబాబు పెండింగ్ పెట్టిన బిల్లులు చెల్లిస్తూ వచ్చామని,బిల్లుల చెల్లింపు ఆలస్యం అవ్వడం కారణంగా చూపడం వసంత కృష్ణప్రసాద్‌కు సరైంది కాదన్నారు. పెత్తందారులకు కాదు. సామాన్యుడికి అవకాశం మా పార్టీలో...ఒక సామాన్య జెడ్‌పిటిసికి అవకాశం ఇచ్చారు వైఎస్ జగన్.మైలవరంలో మరోసారి వైసిపి జెండా ఎగరడం ఖాయమని నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు.

**మైలవరం పాలిటిక్స్‌లో కీలక పరిణామాలు**

మైలవరం పాలిటిక్స్ లో కొన్ని రోజులుగా కొనసాగుతోన్న సస్పెన్స్‌కు ఎంఎల్ఏ వసంత కృష్ణ ప్రసాద్ క్లారిటీ ఇచ్చారు. ఆత్మీయ సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ ఈ సమావేశం ఏర్పాటు చేసుకోవాల్సి రావడం దురదృష్టకరమన్నారు. ఐతవరం నుండి మైలవరం వచ్చి ఆరేళ్ళు పనిచేశానన్న ఆయన ఈ అవకాశం ఇచ్చిన వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఏడాదిన్నరగా ఇబ్బందులు పడుతున్న కారణంగా స్లో అయ్యానన్నారు. మైలవరం ఇన్‌ఛార్జి ఇచ్చిన దగ్గర నుండి పార్టీ కోసం పనిచేశానన్నారు. తాను వర్గాలకతీతంగా పనిచేసి గ్రూపులను ప్రోత్సహించనని చెప్పానన్నారు. కొన్ని సంఘటనల వల్ల చాలా భాధ పడ్డానన్నారు. నియోజక వర్గంలో కొంత భాగానికి మాత్రమే ఎంఎల్ఏగా ఉండాల్సి వచ్చిందన్నారు. మైలవరంలో గ్రూపులను ప్రోత్సహించారని...వైసిపి వాళ్ళే కొండపల్లి మున్సిపాలిటీని ఓడించారని ఆయన ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలవరం నుండే పోటీ చేస్తానని క్లారిటీ ఇచ్చారు. గతంలో నందిగామ ఎస్సీ రిజర్వు చేయడంతో మైలవరానికి వచ్చానని గుర్తుచేసుకున్నారు. గత ఆరేళ్ళుగా మైలవరం నుండే పనిచేస్తున్నాని ఇక్కడే ఉంటానని స్పష్టం చేశారు. అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడడం పక్కా అనే సంకేతాలిచ్చారు. కాని నిర్థిష్టమైన నిర్ణయం త్వరలోనే చెబుతానన్నారు. టిడిపి,జనసేన,కాంగ్రెస్ పార్టీ నుండి నన్ను పార్టీలో చేరాలని అడిగారన్నారు. దానిపై త్వరలోనే నా నిర్ణయం ఉంటుందన్నారు. మరోవైపు మంత్రి జోగిరమేష్ వల్ల పార్టీలో తీవ్రంగా ఇబ్బంది పడ్డానని ఆవేదన వ్యక్తం చేశారు. కొండపల్లి మున్సిపాలిటీ ఓడిపోవడానికి జోగి రమేష్ తమ్ముడికి టికెట్ ఇవ్వకపోవడమే కారణంగా చెప్పుకొచ్చారు.అలాంటి వ్యక్తి వెన్నుపోట్లు చేస్తుంటే వచ్చే ఎన్నికల్లో పార్టీ నుండి ఎలా పోటీ చేస్తాను? అని నిలదీశారు. ఎన్నికల ముందు అధిష్టానం ఎన్ని హామీలిచ్చినా అది ఆకులు కాలిన తర్వాత చేతులు పట్టుకున్నట్లు అవుతుందని హాట్ కామెంట్లు చేశారు.

